## :: “సుందరకాండ పఠనం” – కార్యక్రమం ప్రారంభంలో :: (21.04.2021)

## శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంకీర్తన

**01.** పల్లవి :
ఏమని చెప్పఁగవచ్చు నిదివో నీ ప్రతాపము ।
రామ రామభద్ర సీతారమణ సర్వేశ ॥ ॥ ఏమని ॥

**02.** చరణం :
వెరపున హరువిల్లు విరుఁగఁ దీసిన నాఁడే ।
అరయ విరిగె వీపు లసురులకు ।
వరుస వనవాసపు వ్రతము వట్టినపుడె ।
పరుల మతుల భీతి వట్టె రఘురామ ॥ ॥ ఏమని ॥

**03.** చరణం :
వచ్చి నీవు దండకావనము చొచ్చిన నాఁడే ।
చొచ్చిరి పాతాళ మసురలెల్లాను ।
ముచ్చటాడి చుప్పనాతిముక్కు గోసిన నాఁడే ।
కొచ్చి దైత్యు లాసదెగఁ గోసిరి శ్రీరామ ॥ ॥ ఏమని ॥

**04.** చరణం :
అడరి మారీచుపై నమ్ము విడిచిన నాఁడే ।
విడిచిరి దానవులు వేడుకలెల్లాను ।
బడి విభీషణునిఁ జేపట్టితే రక్కసులెల్లా ।
చిడిసి మల్లెవట్టిరి శ్రీ వేంకటరామ ॥ ॥ ఏమని ॥

- - -